www.pengundailynews.com
# పెన్ గన్
తెలుగు దిన పత్రిక




Published from : Hyderabad | హైదరాబాద్ | సంపుటి :10 | సంచిక :166 | గురువారం 23 జనవరి 2025 | పేజీలు :05 | వేల : 2.00

వారం వర్జ్యం:

షష్ఠి పూర్తి

గురువారం , సూర్యోదయం: 6.50, సూర్యాస్తమయం: 6.04, శ్రీ క్రోధి నామ సంవత్సరం, ఉత్తరాయణం, హేమంత ఋతువు, పుష్యమాసం, కృష్ణపక్షం, షష్ఠి పూర్తి, ఉత్తర ఫల్గుణి: సా.5.07, వర్జ్యం: రా.2.23 4.09కు, రాహుకాలం: సా. 4.30ల 6.00కు, యమగండ కాలం: ప.12.00ల 1.30కు, దుర్ముహూర్తం: సా.4.34ల 5.19కు .



సైఫ్ సర్ నను క్షమించు

సైన్మాలో..

### చలికాలం

| | కనిష్ఠం' | గరిష్ఠం |
|---|---|---|
| ఆసిఫాబాద్ | 9.4 | 30.8 |
| సంగారెడ్డి | 11.0 | 28.8 |
| రంగారెడ్డి | 13.5 | 28.2 |
| వికారాబాద్ | 13.2 | 28.3 |
| మహబూబ్నగర్ | 14.7 | 30.0 |
| కామారెడ్డి | 15.1 | 31.0 |
| రాజన్న సిరిసిల్ల | 15.3 | 29.0 |
| నాగర్ కర్నూల్ | 15.4 | 30.0 |
| భూపాలపల్లి | 15.5 | 29.5 |
| కరీంనగర్ | 15.5 | 29.0 |

### కోడిగుడ్ల ధరలు

హోల్ సెల్ / రిటైల్ 5.40



హైదరాబాద్ 480-00

వరంగల్ 482-00

డజను గుడ్లు రూ.72-00

### బులియన్ ధరలు



హైదరాబాద్

(24క్యారెట్లు) 81,110

(22క్యారెట్లు) 74,350

వెండి (కేజీ)



హైదరాబాద్

1,04,000









# సన్ పెట్రో కెమికల్స్ రూ.45,500 కోట్ల పెట్టుబడులు

**తెలంగాణలో భారీ పంప్డ్ స్టోరేజ్ జలవిద్యుత్, సౌర విద్యుత్ ప్రాజెక్టుల ఏర్పాట్లు దాదాపు 7000 మందికి ఉద్యోగాలు - మరో పదివేల కోట్ల పెట్టుబడులతో 'కంట్రోల్ ఎస్' అత్యాధునిక ఎఐ డేటాసెంటర్ క్లస్టర్ ప్రత్యక్షంగా, పరోక్షంగా 3,600 మందికి ఉపాధి - రూ.800 కోట్లతో యుఎవి తయారీ యూనిట్ - రాష్ట్ర ప్రభుత్వంతో ఆయా కంపెనీలు ఒప్పందం**




హైదరాబాద్,జనవరి 23 ( పెన్ గన్ న్యూస్ ) : స్విట్జర్లాండ్లోని దావోస్లో జరుగుతున్న వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ సదస్సులో తెలంగాణ ప్రభుత్వ నికి పెట్టుబడులు వరదల్లా వస్తున్నాయి. ప్రముఖ ఇంధన సంస్థ అయిన సన్ పెట్రో కెమికల్స్ సంస్థ రూ.4,500 కోట్ల పెట్టుబడులతో తెలంగాణ రాష్ట్రంలో భారీ పంప్డ్ స్టోరేజ్ జల విద్యుత్తు, సౌర విద్యుత్ ప్రాజెక్టులను ఏర్పాటు చేయనుంది. ఈ ప్రాజెక్టుల ఏర్పాటుతో దాదాపు 7,000 మందికి ఉద్యోగాలు లభిస్తాయి. తెలంగాణలోని నాగరక ర్నూల్, మంచిర్యాల, ములుగు జిల్లాలలో పలు ప్రాంతాల్లో ఈ ప్రాజెక్టులు నెలకొల్పనున్నట్లు సన్ పెట్రో కెమికల్స్ సంస్థ ప్రకటించింది. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వం, సన్ పెట్రోకెమికల్స్ సంస్థతో అవగాహన ఇప్పందం (ఎంఓయు) కుదు ర్చుకుంది. తెలంగాణ ప్రభుత్వ సీనియర్ అధికా రులు, సన్ పెట్రోకెమికల్స్ మధ్య ఈ అవగాహన ఒప్పందంపై సంతకం చేశారు. ఇప్పటివరకు దావోస్ వేదికగా తెలంగాణ ప్రభుత్వం చేసుకున్న భారీ ఒప్పందం ఇదే కావడం గమనార్హమని ముఖ్యమంత్రి కార్యాలయం తెలియజేసింది. "ఈ ప్రాజెక్టులు మొత్తం 3,400 మెగావాట్ల సామ ర్థ్యాన్ని కలిగి ఉంటాయి. 5,440 మెగావాట్ల సామర్థ్యంతో దిగువ ఇంటిగ్రేటెడ్ సౌర విద్యుత్ ప్లాంట్లతో అనుబంధంగా ఉంటాయి. రూ.45,500 కోట్ల అంచనా పెట్టుబడితో, ఈ ప్రతి ష్టాత్మక వెంచర్ నిర్మాణ దశలో 7,000 కంటే ఎక్కువ ఉద్యోగాలను సృష్టిస్తుందని అంచనా వేశారు. ఇది తెలంగాణ రాష్ట్ర సామాజిక, ఆర్థిక అభివృద్ధికి గణనీయంగా దోహదపడుతుంది. ఇది తెలంగాణ స్థిరమైన ఇంధన అభివృద్ధి వైపు ఒక ప్రధాన మైలురాయిని సూచిస్తుంది" అని ముఖ్య మంత్రి కార్యాలయం తెలియజేసింది. సన్ పెట్రో కెమికల్స్ సంస్థ భారీ పెట్టుబడిని ముఖ్యమంత్రి ఎ. రేవంత్రెడ్డి స్వాగతిస్తూ "తెలంగాణ దశాబ్ద కాలంలో ఏర్పరిచిన ప్రమాణాలకు రెట్టింపు మొత్తంలో గత ఏడాది దావోస్లో రూ.40,000 కోట్ల సాధించాం. తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం సన్ పెట్రోకెమికల్స్ కుదుర్చుకున్న ఒప్పందం ద్వారా మరింత పెద్ద లక్ష్యాన్ని సాధిం చిందని పేర్కొన్నారు. 'తెలంగాణ పెట్టుబడి అవ కాశాలను, పరిధిని విస్తృతం చేస్తూ, రాష్ట్ర ప్రభుత్వం సేవల రంగం నుంచి నుండి తయారీ రంగం వరకు, ఆవిష్కరణ ఆధారిత నుండి సంప్ర దాయ విద్యుత్ కేంద్రాల వరకు అన్ని రంగాలకు సమాన ప్రాముఖ్యతను ఇస్తోంది. ఇది మనయువ తకు పెద్ద సంఖ్యలో ఉద్యోగాలను సృష్టిస్తుంది. నాగర్ కర్నూల్, మంచిర్యాల, ములుగు ప్రాంతాల చుట్టూ అత్యంత ప్రభావవంతమైన మార్పును సృష్టిస్తుంది' అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. పరిశ్రమల మంత్రి డి.శ్రీధర్ బాబు మాట్లా దుకూ దాదాపు ఒక సంవత్సరం పాటు జరిగిన అంకిత భావంతో అనేక దఫాలుగా చర్చలు, అనేక సమావేశా లతో కూడిన ప్రయత్నాల ఫలితమే ఈ ఒప్పందం అని అన్నారు.

'కంట్రోల్ ఎస్' పదివేల కోట్ల పెట్టుబడి తెలంగాణ రాష్ట్రంలో అత్యాధునిక ఆర్టిఫిషియల్ ఇంటిలి జెన్స్ (ఎఐ) డేటాసెంటర్ క్లస్టర్ను 'కంట్రోల్ ఎస్ డేటా సెంటర్స్ లిమిటెడ్ (సిటిఆర్ఎల్ఎస్) కంపెనీ నెలకొల్ప నుంది. దాదాపు రూ.10 వేల కోట్ల పెట్టుబడులతో సుమారు 400 మెగా వాట్ల సామర్థ్యంతో ఈ ఆర్టిఫిష యల్ డేటా సెంటర్ క్లస్టర్ ఏర్పాటు చేయనున్నట్లు కంపెనీ ప్రకటించింది. ఈ ప్రాజెక్ట్ ప్రత్యక్షంగా, పరో క్షంగా దాదాపు 3,600 మందికి ఉద్యోగాలు లభిస్తాయి. ఈ మేరకు దావోస్లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సు సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం, 'కంట్రోల్ ఎస్ డేటా సెంటర్స్ లిమిటెడ్' కంపెనీ మధ్య అవగాహన ఒప్పందం (ఎంఓయు) కుదిరింది. ఈ సందర్భంగా తెలంగాణ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో డిజిటల్ మౌలిక సదుపాయాల అభివృద్ధిలో ఈ సిటిఆర్ఎల్ఎస్ డేటా సెంటర్ ఏర్పాటు మరో మైలు రాయిగా నిలుస్తుందని, ఐటి సేవల సామర్థ్యం పెరుగు తుందని, ఉపాధి అవకాశాలు మెరుగుపడుతాయని వివ రించారు. డేటా సెంటర్ల ఏర్పాటు తెలంగాణలో ఐటి సేవల ప్రమాణాలు మరింత అభివృద్ధి సాధిస్తాయని కంట్రోల్ ఎస్ సిఈఓ శ్రీధర్ పిన్నపురెడ్డి అన్నారు. తెలం గాణ ప్రభుత్వంతో భాగస్వామ్యం పంచుకోవడం గర్వంగా ఉందన్నారు. కాగా ప్రముఖ గ్లోబల్ టెక్నాలజీ కంపెనీ హెచ్సీఎల్ హైదరాబాద్లో కొత్త టెక్ సెంటర్ను ప్రారంభించనుంది. స్విట్జర్లాండ్లోని దావోస్లో జరు గుతున్న వరల్డ్ ఎకనామిక్ ఫోరం సమావేశాలలో భాగంగా బుధవారం తెలంగాణ పెవిలియన్లో ముఖ్య మంత్రి ఎ. రేవంత్రెడ్డి, రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు, హెచ్ఎల్ టెక్ గ్లోబల్ సీఈఓ, ఎండి సి. విజయకుమార్ చర్చలు జరిపారు. హెచ్సి ఎల్ కొత్త సెంటర్లో లైఫ్ సైన్సెస్, ఫైనాన్షియల్ సర్వీ సెస్ సేవలకు ప్రాధాన్యమిస్తుంది. అత్యాధునిక క్లౌడ్, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ (ఎఐ), డిజిటల్ ట్రాన్సుర్మే అర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ (ఎఐ), డిజిటల్ ట్రాన్సుర్మే షన్ సొల్యూషన్లను అందిస్తుంది. హైటెక్ సిటీలో 3.20 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో హెచ్సీఎల్ కొత్త క్యాంపస్ ఏర్పాటవుతుంది. ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ నుండి గోల్డ్ సర్టిఫికేషన్ అందుకుంది. ఈ సెంటర్ ద్వారా దాదాపు 5,000 మంది ఐటి నిపుణు లకు ఉద్యోగాలు లభిస్తాయి. ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలతో పాటు, ఐటిలో ప్రతిభా వంతులైన నిపు ణులతో ఇప్పటికే హెచ్సీఎల్ గ్లోబల్ నెట్ వర్క్ సెంట ర్ గా హైదరాబాద్ అందరి దృష్టిని ఆకర్షిస్తోందని, ఈ కొత్త సెంటర్ మరింత అత్యాధునిక సామర్థ్యాన్ని అందు బాటులోకి తెస్తుందని హెచ్సీఎల్ టెక్ సిఈఓ విజయకు మార్ అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో హెచ్సీఎల్ సేవల విస్తరణను ముఖ్యమంత్రి ఎ.రేవంత్రెడ్డి స్వాగతించారు. ప్రపంచంలో ఐటి హబ్ గా హైదరాబాద్ తన స్థానాన్ని మరోసారి పదిలం చేసుకుందని సిఎం అభిప్రాయప డ్డారు. వచ్చే నెలలో కొత్త సెంటర్ను ప్రారంభించాలని ఆహ్వానించారు. స్థానిక యువతకు ఉద్యోగాలతో పాటు హైదరాబాద్ లోని టెక్నాలజీ, ఇన్నోవేషన్ పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టు బడి ఉందని ఐటి మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. ద్వితీయ శ్రేణి, తృతీయ శ్రేణి నగరాలకు ఐటి పరిశ్రమను విస్తరిం చాలని హెచ్సీఎల్ టెక్ ప్రతినిధులను కోరారు. ప్రభుత్వం తరపున తగిన సహకారం అందిస్తామని చెప్పారు. 2007 నుంచే హెచ్సిఎల్ హైదరాబాద్ నుంచి ప్రపంచ వ్యాప్తంగా తమ క్లయింట్లకు సేవలను అంది స్తోందని, కొత్త కేంద్రంతో హైదరాబాద్లో హెచ్సీఎల్ స్తోందని, కొత్త కేంద్రంతో హైదరాబాద్లో హెచ్సిఎల్ మొత్తం అయిదు సెంటర్లను విస్తరించనున్నట్లు ముఖ్య మంత్రి కార్యాలయం తెలియజేసింది. అధునాతన ఆన్మాన్డ్ ఏరియల్ సిస్టమ్స్ తెలంగాణ రాష్ట్రంలో రూ.800 కోట్లతో అధునాతన ఆన్ మాన్డ్ ఏరియల్ సిస్టమ్స్ (యుఎవి) తయారీ యూని ట్ను ఏర్పాటు చేయనున్నట్లు జెఎస్ డబ్ల్యూ సంస్థ ప్రక టించింది. ఈ మేరకు రాష్ట్రంలో అత్యాధునిక మానవర హిత వైమానిక వ్యవస్థల తయారీ కేంద్రాన్ని స్థాపించడా నికి జెఎస్ డబ్ల్యు డిఫెన్స్ అనుబంధ సంస్థ అయిన జెఎస్ డబ్ల్యు యుఎవి లిమిటెడ్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దావోస్లో బుధవారం అవగాహన ఒప్పందం కుదుర్చు కుంది. తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, అవగాహన ఒప్పందంపై సంతకం చేశారు. ఈ ప్రాజెక్టుతో డ్రోన్ టెక్నాలజీకి తెలంగాణ ప్రధాన కేంద్రంగా మారే అవకాశముందని ప్రభుత్వం ప్రకటించారు. ఈ వ్యూహా త్మక చొరవలో భాగంగా జెఎస్ డబ్ల్యు యుఎవి అమెరి కాకు చెందిన ప్రముఖ రక్షణ సాంకేతిక సంస్థతో కలిసి, ఈ ప్రాజెక్టులో సుమారు రూ.800 కోట్లు పెట్టుబడి పెట్ట నుంది. ఈ మైలురాయి చొరవ 200 కంటే ఎక్కువ అధి ఈ కంగా విలువ ఉద్యోగాలను సృష్టిస్తుందని, అత్యాధునిక సాంకేతికత, రక్షణ ఆవిష్కరణలకు కేంద్రంగా తెలం గాణ స్థానాన్ని బలోపేతం చేస్తుందని భావిస్తున్నారు. అధునాతన సాంకేతిక పెట్టుబడులకు ప్రాధాన్యత గల గమ్యస్థానంగా మారే తెలంగాణ ప్రయాణంలో ఈ అవ గాహన ఒప్పందం ఒక ముఖ్యమైన మైలురాయిని సూచి స్తుందని, ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి మరియు ఉపాధి అవకాశాలను సృష్టించడానికి రాష్ట్రం అంకితభా వాన్ని ప్రతిబింబిస్తుందని ప్రభుత్వం ప్రకటించింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ 'హైదరాబాద్, తెలంగాణ చాలా కాలంగా ప్రపంచ మార్కెట్లో సాఫ్ట్ వేర్, ఫార్మా లీడర్గా ఉన్నాయి. స్పష్ట మైన దార్శనికత, శ్రద్ధగల ప్రయత్నాలతో, సెమీకండ క్టర్లు, రక్షణ, ప్రైవేట్ స్థలం నుండి ఎఫ్ఎంసిజి వరకు అన్ని రంగాల తయారీలో పెట్టుబడులకు స్పష్టమైన లీడ ర్ తెలంగాణ ప్రభుత్వం స్థాపించేందుకు ప్రయత్నం చేస్తోంది. చైనా ప్లస్ వన్ వ్యూహం కోసం తెలంగాణను ప్రపంచానికి ప్రాధాన్యత గల ఎంపికగా ఉంచడానికి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు ఫలితా లను ఇవ్వడం ప్రారంభించాయి' అని అన్నారు.



# మండల స్థాయిలో కాంప్లెక్స్ సమావేశాల పరిశీలన



సదాశివపేట,జనవరి 23 ( పెన్ గన్ న్యూస్ ) : మండల స్థాయిలో కాంప్లెక్స్ సమావేశాలు నిర్వహించారు.పాఠశాలల వారీగా హెచ్.ఎంలు, టీచర్లులలో ప్రతిరోజూ 50% పాల్గొనే విధంగా 2 రోజులు ఈ సమావేశాలు నిర్వహించడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు. ఈ సమావేశాలలో ఉపాధ్యాయులకు తగు సూచనలు చేయడం జరిగిందని,చర్చించిన అంశాలు బేస్‌లైన్‌పై పాఠశాల వారీగా సమీక్షించి మరియు ఫలితాన్ని మిడ్ లైన్ పరీక్షతో సరి పోల్చడం జరిగిందని, ఎఫ్.ఎల్.ఎన్ అమలుపై వివరణాత్మక చేర్చిడం జరిగిందని,ఆన్‌లైన్ ఎఫ్.ఎల్.ఎన్ మరియు సిసిఇ మార్కుల ఎంట్రీ, ప్రతి పాఠశాలకు నెలలో ఒక్కసారైనా సందర్శించే మండల విద్యాధికారి, మండల నోడల్ అధికారి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పాఠశాలను సందర్శించినప్పుడు వారు పరిశీలించి అంశాలను చెప్పారని,లెర్నింగ్ అవుట్ కంస్ అనగా సబ్జెక్ట్ వారీగా,క్లాస్ వారీగా వాటి సాధనకు ఏ విధంగా కృషి చేయాలని,విద్యార్థుల గైర్హాజరు తగ్గించే విధంగా తీసుకోవాల్సిన చర్యలు,విద్యార్థులు చదవడం, రాయడం ఏ విధంగా మెరుగుపరచడానికి మరియు స్కూల్ అసెంబ్లీలో, ప్రతి తల్లిదండ్రుల సమావేశంలో పఠన కార్యకలాపాలను నిర్వహించడానికి,లైబ్రరీ వ్యవధి యొక్క ప్రాముఖ్యతను తెలుపుతూ,టెక్స్ట్ బుక్స్,పీరియడ్ ప్లాన్స్,వర్క్ బుక్స్ అలైన్‌మెంట్,పీరియడ్ ప్లాన్‌ల తయారీ వాటి ప్రదర్శన,స్టూడెంట్ ట్రాకర్ యాప్ మరియు ఇతర యాప్‌లపై సందేహాల నివృత్తి, ఎఫ్.ఎల్.ఎన్ మరింత విజయవంతం చేసేందుకు తీసుకున్న చర్యలపై చర్చించారు.

# బాధితులను పరామర్శించిన కెజెఆర్



బొల్లారం ,జనవరి 23 ( పెన్ గన్ న్యూస్ ) : బొల్లారం మున్సిపల్ పరిధిలో 20వ తారీకు సోమవారం రాత్రి శ్రీకర కెమికల్ ఫ్యాక్టరీలో రియాక్టర్ పేలి ఏడు మందికి గాయాలు కావడం జరిగింది. వాళ్లందర్నీ బొల్లారం మున్సిపల్ బిజెపి టౌన్ అధ్యక్షుడు కెజెఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి వాళ్లందర్నీ పరామర్శించారు. వారిలో ఇద్దరు ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారు వారిని కలిసి వారికి మనోధైర్యం ఇవ్వడం జరిగింది. ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న వారితో ఆనంద్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ మీరు ఎవరూ భయపడకండి. మీరు మంచిగా కోలుకుని మీ ఇంటికి వెళతారని వాళ్ళందరికీ ధైర్యం చెప్పడం జరిగింది. మీకు ఏ కష్టం ఉన్నా ఏ ఇబ్బంది జరిగినా నాకు ఫోన్ చేయండి నేను మీ వెంట ఉంటాను అని కార్మికులకు భరోసా ఇవ్వడం జరిగింది. అలాగే కంపెనీ యజమానితో మాట్లాడి వాళ్లకు ఎలాంటి ఇబ్బంది జరగకుండా చూసుకోవాలని మంచి వైద్యం అందించాలని, వారికి సకాలంలో సహాయసహకారాలు అందించాలని చెప్పి కోరడం జరిగింది.

# ఇందిరమ్మ ఇళ్లు రేషన్ కార్డులు నిరంతర ప్రక్రియ

**- జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు**




సంగారెడ్డి,జనవరి 23 ( పెన్ గన్ న్యూస్ ) : జిల్లాలోని అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేయడమే లక్ష్యంగా గ్రామసభలు నిర్వహిస్తున్న సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. బుధవారం చౌటకూర్ మండలం బద్రి గూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామ సభకు కలెక్టర్ వల్లూరు క్రాంతి, మునిపల్లి మండలంలో బుధేరా గ్రామంలో అదనపుకల్లెక్టర్ చంద్రశేఖర్ లు వేరువేరుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన గ్రామసభలలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు మాట్లాడారు. ఈ నెల 26 నుండి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల కింద లబ్ధి పొందేందుకు గాను అర్హులైన ప్రతి ఒక్కరు గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలని గ్రామస్తులకు సూచించారు. ఈ నెల 26 నుండి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల ప్రారంభిచనునట్లు తెలిపారు. సంక్షేమ పథకాల అమలు నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని, ముసాయిదా జాబితాలో పేర్లు రాని వారు ఎలాంటి ఆందోళనకు, అపోహలకు గురి కావలసిన అవసరం లేదన్నారు. అర్హత కలిగిన వారందరూ కూడా మళ్ళీ గ్రామ సభలో లేదా ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ప్రజా పాలన సేవా కేంద్రాలలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు తదితర పథకాల కోసం వచ్చిన ప్రతి దరఖాస్తును పరిశీలించి, అర్హులందరికీ లబ్ధి చేకూరుస్తామని భరోసా కల్పించారు. ఈ మేరకు గ్రామాలలో అర్హులైన వారు ఆయా సంక్షేమ పథకాల కింద దరఖాస్తులు చేసుకునేలా విద్యావంతులు, యువకులు ,గ్రామ పెద్దలు చొరవ చూపాలని సూచించారు. గ్రామసభలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయని తెలిపారు. అర్హులైన అందరికీ పథకాలు వర్తిస్తాయని, ఇదొక నిరంతర ప్రక్రియ అని గ్రామస్తులకు తెలిపారు. ప్రజలు ఈ సభలను ఉపయోగించుకుని తమ అర్హతను నిర్ధారించి, పథకాల లబ్ధి పొందాలని సూచించారు.పంటలు సాగు చేస్తున్న ప్రతి రైతుకు ప్రభుత్వం రైతు భరోసా పథకం కింద ఎకరానికి 12,000 రూపాయలు చొప్పున పెట్టుబడి సాయం అందిస్తుందని అన్నారు. సాగు భూమిలేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా క్రింద ఒక్కో విడత 6 వేల రూపాయలు చొప్పున రెండు విడుదలకు 12 వేల రూపాయలు అందించడం జరుగుతుందన్నారు. రేషన్ కార్డులో కుటుంబ సభ్యుల పేర్లను చేర్చడం లేదా తొలగించడం జరగలేదని అన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం అర్హులైన వారికి కొత్త రేషన్ కార్డులను జారీ చేయడాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకుందని పేర్కొన్నారు. అర్హుల నిర్ధారణ కోసం సామాజిక-ఆర్థిక సర్వే, మీ సేవా దరఖాస్తులు, గ్రామ సభలు, వార్డు సభల ద్వారా అందిన దరఖాస్తులను స్వీకరించి, సమగ్రంగా పరిశీలన జరుపుతున్నామని తెలిపారు . ప్రతి అర్హుడికి రేషన్ కార్డులు అందించేందుకు పారదర్శకంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం ప్రభుత్వం అర్హులైన సభ్యులకు సర్వే ఆధారంగా ఎంపిక చేసిన లబ్ధిదారుల వివరాలను వార్డు,గ్రామ సభలో అందరి సమక్షంలో చదివి వినిపించడం జరుగుతుందని అన్నారు. ఎక్కడ కూడా నిర్లక్ష్యాని తావు లేకుండా అధికారులందరూ అత్యంత జాగ్రత్తగా ఈ ప్రక్రియను సజావుగా నిర్వహించాలని పేర్కొన్నారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు ప్రజల అభివృద్ధికి ఎంతో దోహదపడతాయని చెప్పారు. ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు గ్రామ, వార్డు సభలు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయని పేర్కొన్నారు. లబ్ధిదారుల పేర్లు లిస్ట్‌లో రాకపోతే ఎటువంటి ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని, గ్రామ, వార్డు సభలో మళ్లీ దరఖాస్తు చేసుకోవచ్చని,సంబంధిత సమస్యలను పరిష్కరించడానికి అధికారులు ఎప్పుడూ అందుబాటులో ఉంటారని తెలిపారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ లబ్ధి చేకూర్చేందుకు కృషి చేస్తామన్నారు. గ్రామసభల తరువాత కూడా తహసిల్దార్, మున్సిపల్ కార్యాలయాల్లోని ప్రజా పాలన కేంద్రాలలో ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమాలలో ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు,ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ప్రాణాలు బలిగొంటున్న భారీవాహాలను అడ్డుకున్న స్థానిక నాయకులు

**- స్థానిక నాయకుల పై పోలీసుల అక్రమ కేసు**




ఉమ్మడి వరంగల్ జిల్లా,జనవరి 23 ( పెన్ గన్ న్యూస్ ) : మడికొండ నుండి ధర్మసాగర్ వైపు గత కొంతకాలంగా భారీ వాహనాల రాకపోకల వలన అనేక మంది గ్రామ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు భారీ వాహనాల డ్రైవర్లు తాగి రాత్రిపూట బండ్లు నడపడం వలన ఇండ్ల మీదికి దుసుకొచ్చి ఇండ్లను నేలమట్టం చేయడం జరిగినది ప్రమాదవశాత్తు ప్రాణపాయం తప్పిన స్వల్ప గాయాలతో బయటపడడం జరిగినది అదేవిధంగ మడికొండ సక్సెస్ స్కూల్ బస్సు పిల్లలను సాయంత్రం వారి ఇండ్ల వద్ద దింపడానికి వెళ్తున్న క్రమంలో అతివేగంగా దూసుకు వచ్చి స్కూల్ బస్సును ఢీకొట్టడం జరిగినది అనేక మంది స్కూల్ పిల్లలు గాయాల పాలు కావడం జరిగినది స్థానిక ఎమ్మెల్యే గారికి మరియు రోడ్డు రవాణా శాఖ అధికారులకు జి డబ్ల్యూ ఎం సి కమిషనర్ కు ఎన్ని ఫిర్యాదులు చేసిన ఫలితం లేకపోయింది కాబట్టి ఆగస్టు ఒకటవ తారీకు 2024 రోజున మడికొండ నుండి ధర్మసాగర్ వైపు భారీ వాహనాలను రాకుండా చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు నాయకులు నిరసన వ్యక్తం చేసిన సందర్భంగా నిరసన కార్యక్రమంలో పాల్గొన్న వారిపై మడికొండ పోలీసులు నాడు కేసులు పెట్టడం వలన బుధవారం కోర్టుకు హాజరైన మడికొండ వాసులు పోనగోటి వెంకట్ రావు, గడ్డం మహేందర్, బొల్లికొండ వినోద్, దువ్వ నవీన్, మాచర్ల రంజిత్, చట్ల అజయ్, వస్కుల మౌళి, ఎలగొండ శివ, దువ్వ కిషన్, నర్ర నరేష్, మీనుగు సతీష్, తదుపరి విచారణ నిమిత్తం జూన్ 18వ తారీకు రోజు హాజరుకావాలని కోర్టు ఆదేశించడం జరిగినది.

# సిపిఎం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి




జహీరాబాద్,జనవరి 23 ( పెన్ గన్ న్యూస్ ) : ప్రజాపోరాటల సారధి, ప్రజా సమస్యలపై అనేక ఉద్యమాలు, పోరాటాలతో అనేక విజయాలు సాధిస్తున్న సీపీఎం పార్టీ రాష్ట్ర 4వ మహాసభలు ఈనెల 25-28 వరకు సంగారెడ్డిలో జరుగుతున్నాయని, మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు భూపాల్ పిలుపునిచ్చారు.బుధవారం మహాసభల ప్రచార జాతా ముగింపు సభ జహీరాబాద్ పట్టణంలో జరిగింది. ఈసందర్భంగా భూపాల్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా, కార్మిక, రైతాంగ వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ కార్పొరేట్స్ కు అనుకూలంగా వ్యవహరిస్తూ ప్రజలను, కార్మికులను మోసం చేస్తున్నాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం వేల కోట్లను కార్పొరేట్లకు రాయితీలు ఇస్తూ పేదలకు మాత్రం మొండి చేయి చూపడం సరైనది కాదని అన్నారు. కార్మికులకు కనీస వేతనాలు, రైతులకు గిట్టుబాటు ధరలు ఇవ్వకుండా యాజమాన్యాలకు వత్తాసు పలకడం అలవాటుగా మారిందని వీటన్నింటిపై సీపీఎం ఉద్యమాలు చేస్తుందని అన్నారు. సభలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం .నర్సింలు, సీపీఎం జహీరాబాద్ ఏరియా కార్యదర్శి బి..రాంచందర్, కమిటీ సభ్యులు ఎస్.మహిపాల్, కౌడి నర్సింలు, చంద్రన్న, వీరయ్య గౌడ్, నాయకులు సలీమొద్దిన్,రాజిరెడ్డి, ముజాహెద్, ముతబీర్, శాంతమ్మ, తదితరులున్నారు.

# భేటీ బచావో భేటీ పడవో దశాబ్ది ఉత్సవాలు




సంగారెడ్డి,జనవరి 23 ( పెన్ గన్ న్యూస్ ) : జిల్లా శిశు సంక్షేమ శాఖ మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో మిషన్ శక్తి భేటీ బచావో భేటీ పడవో దశాబ్ది ఉత్సవాలు జడ్పీ ఎచ్ ఎస్ మామిడిపల్లి పాఠశాలలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యకమంలో భాగంగా బాలికల ప్రాముఖ్యతను తెలియజేస్తూ బాలికలు అన్ని రంగాలలో ముందు వుండాలి అని బాల బాలికలు సమానం మరియు విద్య ప్రాముఖ్యతను తెలియజేస్తూ విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించి, బైక్ మరియు సైకిల్ ర్యాలీ,ప్రభాత ఫేరి , సిగ్నేచర్ క్యాంపెయిన్ మరియు తదితర కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యకమానికి ముఖ్య అతిథి గా ఎం ఈ ఓ జోగప్ప, జిల్లా మహిళ సాధికారిత కేంద్రం సమన్వయ కర్త పల్లవి, ప్రిన్సిపల్ సుజాతా,సూపర్వైజర్ సునీత బాయి, విశాల,అంగన్వాడీ టీచర్స్, పాఠశాల సిబ్బంది,విద్యార్థులు,యూత్ సభ్యులు, ఆశ,ఎ ఎన్ ఎం తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులతో సంబంధం లేకుండా భూమిలేని పేదలందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వర్తింపజేయాలి



నారాయణ ఖేడ్,జనవరి 23 ( పెన్ గన్ న్యూస్ ) : ఉపాధి హామీ పనులతో సంబంధం లేకుండా భూమిలేని పేదలందరికీ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలన్నీ పేదలందరికీ అందించాలని డి హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు ఎస్ గణపతి అన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ– అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డులు, మంజూరు చేయాలని కోరారు. వృద్ధులకు వికలాంగులకు వితంతువులకు పెంచిన పెన్షన్లను తక్షణమే మంజూరు చేయాలన్నారు. మహిళలకు ఇచ్చే పథకాలతో పాటు, రాష్ట్ర ప్రభుత్వ ఇచ్చిన హామీలన్నింటినీ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..



జహీరాబాద్,జనవరి 23 ( పెన్ గన్ న్యూస్ ) : ప్రతి అక్షరం.. ప్రజల పక్షంగా పెన్ గన్ పత్రిక ఉంటుందని కాంగ్రెస్ పార్టీ పట్టణ సీనియర్ నాయకులు శ్రీకాంత్ రెడ్డి పెన్ గన్ నూతన క్యాలెండర్ విడుదల చేశారు అనంతరం అయన మాట్లాడుతూ.. ప్రజల సమస్యలు ఎక్కడ ఉంటే అక్కడ పెన్ గన్ పత్రిక ఉంటుందని, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిలా పని చేస్తుందని, ప్రజల పక్షమని అన్నారు.. ఈ కార్యక్రమం లో నాయకులు నర్సింహా రెడ్డి పెన్ గన్ ఎడిటర్ రాయికోటి నర్సిములు తదితరులు ఉన్నారు.

# అర్హులైన ప్రతీ ఒక్కరికి సంక్షేమ పథకాలు

**- స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి**



ఉమ్మడి వరంగల్ జిలా,జనవరి 23 ( పెన్ గన్ న్యూస్ ) : చిల్పూర్ మండలం చిన్నపెండ్యాలలో నిర్వహించిన గ్రామ సభలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గ్రామస్తులవద్దకు వెళ్లి మీరు దేనికి దరఖాస్తు చేసుకున్నారు. లిస్ట్ లో పేరు వచ్చిందా అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. లిస్టో పేరు లేని వారు మళ్ళీ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అనంతరం గ్రామ సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల పంపిణీ తదితర కార్యక్రమాలను ఈనెల 26వ తేదీ నుంచి అందించడమే లక్ష్యంగా గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజా పాలన, కుల గణన సర్వేలో భాగంగా సేకరించిన ఫిర్యాదులతో పాటు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల వివరాలను సిబ్బంది ఇంటింటికి వెళ్లి అర్హులైన వారి వివరాలను సేకరించి ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. ఎంపిక చేయబడిన లబ్ధిదారుల వివరాలను గ్రామసభలలో ప్రజల సమక్షంలో చదివి ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద కూడా అతికించడం జరుగుతుందని తెలిపారు. ఇంకా అర్హులైన వారు ఉండి జాబితాలో పేరు లేనివారు తిరిగి దరఖాస్తు చేసుకుంటే వారి దరఖాస్తులను కూడా పరిశీలించి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకం నిరంతర ప్రక్రియ అని అర్హత ఉన్నప్పటికీ పథకంలో పేరు లేని వారు నిరాశ నిస్పృహలకు లోను కావద్దని అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు ఇప్పించే బాధ్యత నాదని స్పష్టం చేశారు. వ్యవసాయం చేసే ప్రతీ ఎకరానికి రైతు భరోసా అందించడం జాతుగుతుందని అలాగే భూమి లేని, ఉపాధి హామీ పనులకు వెళ్లే నిరుపేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ద్వారా ఏడాదికి 12వేల రూపాయలు అందించనున్నట్లు వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా 40లక్షల రేషన్ కార్డులు, 4లక్షల 50వేల ఇందిరమ్మ ఇల్లు అందించనుందని ఇంకా ఎక్కువైనా ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. గ్రామ సభలలో నిజమైన అర్హులకు సంక్షేమ పథకాలు అందే విధంగా గ్రామస్తులు అధికారులకు సహకరించాలని సూచించారు. ఇందులో ఎలాంటి రాజకీయాలకు అవకాశం లేదని స్పష్టం చేశారు. చిన్నపెండ్యాల గ్రామం జాతీయ రహదారికి అనుకోని ఉన్నందున త్వరలోనే సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయనున్నట్లు అలాగే ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణం చేయనున్నట్లు తెలిపారు. చిన్నపెండ్యాల గ్రామానికి సాగు నీరు అందించేందుకు 2కోట్ల చెక్ డ్యామ్ నిర్మించి సాగు నీరు అందిస్తున్నట్లు వెల్లడించారు. చిన్నపెండ్యాల నుండి పెద్దపెండ్యాల రోడ్డుకు త్వరలోనే మంజూరు వస్తుందని అన్నారు. చిన్న పెండ్యాల గ్రామంలో 4లైన్ల రహదారి నిర్మించి సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేస్తానని తెలిపారు. చిన్నపెండ్యాల గ్రామం మొదటి నుండి రాజకీయంగా అండగా ఉంటుందని చిన్నపెండ్యాల గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డివో, తహసీల్దార్, ఇతర మండల అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



అందోల్,జనవరి 23 ( పెన్ గన్ న్యూస్ ) : ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పంబల్ల దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో నూతన సంవత్సరం 2025 క్యాలెండర్ ను బుధవారం చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి చేతులమీదుగా హైదరాబాద్ లో ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు కొండాపురం జగన్, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు బైండ్ల అశోక్, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా నాయకులు మన్నే సాగర్, ప్రభుదాస్, నందకిషోర్, గోపాల్, మల్లేశం, సురేష్, మన్నే యాదగిరి, పురుషోత్తం, రవీందర్, ఆంజనేయులు, నగేష్, మోహన్ రాజ్, వెంకటేశం తదితరులు

## కేతకిలో పూజలు చేసిన ఎమ్మెల్యే లు సునీతాలక్ష్మారెడ్డి,,మాణిక్ రావు



ఝరాసంగం,జనవరి 23 ( పెన్ గన్ న్యూస్ ) : దక్షణ కాశీగా ప్రసిద్ధి చెందిన శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి దేవాలయానికి నర్సాపూర్ ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి, జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు బుధవారం ఆలయాన్ని దర్శించుకున్నారు. ముందుగా ఆలయ రాజగోపురం ముందు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం గర్భగుడిలోని పార్వతీ సమేత సంగమేశ్వర స్వామిని దర్శించుకుని రుద్రాభిషేకం నిర్వహించారు. ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలను అందజేసి పూలమాలశాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా డిసిఎంఎఫ్ చైర్మన్ మల్కాపురం శివకుమార్, మండల బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వెంకటేశం,మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు బొగ్గుల జగదీశ్వర్,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నామ రవి కిరణ్, కేతకి ఆలయ మాజీ చైర్మన్ నీల వెంకటేశం,బిఆర్ఎస్ నాయకులు ఎంపీ నాగన్న పాటిల్ ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ లో ఉన్న సమస్యలను పరిష్కరించాలి




జహీరాబాద్,జనవరి 23 ( పెన్ గన్ న్యూస్ ) : సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని ఎల్ ఐ సి కార్యాలయం గేట్ ఎదుట తమ పెండింగ్ సమస్యలను పరిష్కరించక పోవడం పట్ల ఉద్యోగులు నిరసన తెలిపారు. బుధవారం నాడు కార్యాలయం ఎదుట ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ జహీరాబాద్ శాఖ ప్రధాన కార్యదర్శి అశోక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం లో అధ్యక్షులు శ్రీనివాస్, నాయకులు మాణయ్య, సాయి హరి, చంటి, బి అశోక్, రాజ్ శేఖర్, రామ కృష్ణ, నర్సిములు, మధు సూధన్, విష్ణు, మార్కండేయలు జె, జమున తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తమ సంఘానికి చట్ట బద్ధ గుర్తింపు ఇవ్వాలని, ఖాళీగా ఉన్న క్లాస్ –3, క్లాస్–4 ఉద్యోగుల భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రజలు భీమా మొత్తం పై చెల్లిస్తున్న జివిస్టి ని ఎత్తివేయాలని అన్నారు. పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలని కోరారు.

# అంబేద్కర్ స్టడీ సర్కిల్ క్యాలెండరు ఆవిష్కరణ



రాయికోడ్,జనవరి 23 ( పెన్ గన్ న్యూస్ ) : సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల పరిధిలోని సింగితం గ్రామంలో బుధవారం నాడు మండల తాజా మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రభాకర్ మరియు హెచ్ఎం విట్టల్ సార్ ఆధ్వర్యంలో అంబేద్కర్ స్టడీ సర్కిల్ క్యాలెండరు 2025 ను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహమ్మద్ రఫిక్ మియా, బాలయ్య, మొగులయ్య, అనిల్ రావణ్, మోహన్, సంజీవులు,జప్పు, శ్యామ్, సయ్యద్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# రేపే పోలీస్ స్టేషన్ ప్రారంభం




నాగలిగిద్ద,జనవరి 23 ( పెన్ గన్ న్యూస్ ) : నాగల్ గిద్ద మండలం పోలీస్ స్టేషన్ ప్రారంభం కానుంది అని పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ బి సాయిలు తెలిపారు.ఇన్ని రోజులుగా అద్దె భవనంలో కొనసాగుతున్న పోలీస్ స్టేషన్ శుక్రవారం శాశ్వత భవనంలోకి వెళ్ళుతము. ఈ పోలీస్ స్టేషన్ ప్రారంభం చేయడానికి సంగారెడ్డి జిల్లా ఎస్పీ,స్థానిక ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్,ఎమ్మెల్యే డాక్టర్ సంజీవ్ రెడ్డి ముఖ్యఅతితులుగా హాజరుకానున్నారు అని సబ్ ఇన్స్పెక్టర్ బి సాయిలు తెలిపారు.




పెన్ గన్
తెలుగు దిన పత్రిక
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనాల
(అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
ఫోన్ నెంబర్ : 9441284927

# వేతన జీవులకు ఆదాయ పన్ను పరిమితి పెంచాలి



సంగారెడ్డి,జనవరి 23 ( పెన్ గన్ న్యూస్ ) : గత పది సంవత్సరాలనుండి ఆదాయ పరిమితి ఉద్యోగులకు సంవత్సరానికి 500000 ఉండడం వలన సగటు వేతన జీవులకు ఆదాయంలో 30% టాక్స్ కడుతున్నారు.అని ఎస్సి ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు పెద్దపురం దుర్గయ్య అన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ దేశంలో మొత్తం టాక్స్ కట్టేవారు కేవలం 2% మాత్రమే ఉంటే అందులో 100% టాక్స్ కడుతున్న వర్గాలు కేవలం ఉద్యోగులు మాత్రమే. ప్రతి సంవత్సర%శీ% ఉద్యోగులు ఆదాయపరిమితి పెంపు కొరకు ఎదురు చూసిన నిరాశే మిగిలింది.అన్నారు.కనీసం. ఫిబ్రవరి నెలలో కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టేటప్పుడు ఆదాయ పరిమితిని 10లక్షలు పెంచాలని ఎస్సి ఎస్టీ ఉపాధ్యాయ సంఘం సంగారెడ్డి పక్షాన కేంద్ర ప్రభుత్వంకు మనవి చేస్తున్నాము .అదేవిదంగా దేశంలో అర్హత ఉన్న వారిని ప్రోత్సహించి అందరు టాక్స్ కట్టేవిదంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని కోరుతున్నామన్నారు

# కాంగ్రెస్ పార్టీ నాయకులు నోరు అదుపులో పెట్టుకోవాలి



బొల్లారం,జనవరి 23 ( పెన్ గన్ న్యూస్ ) : బొల్లారం మున్సిపాల్ పరిధిలో మంగళవారం జరిగిన విషయ పై కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడిన మాటల గురించి బి ఆర్ స్ పార్టీ నాయకులు మీడియా సమావేశం ఏర్పాటు చేసి బి ఆర్ స్ పార్టీ నాయకులపై అనుచిత వాక్యాలు చేసిన శ్రీకాంత్ రెడ్డి నోరు అదుపులో పెట్టుకోవాలి అని ఏచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ లో ఉన్న గ్రూప్ తగాదాలు పరీక్షించుకోక మీ నాయకుని మెప్పు కోసం బి ఆర్ ఎస్ పార్టీ నాయకుల పైన భూతులు మాట్లాడి అభండాలు వేస్తే చూస్తూ ఊరుకోము అని తెలిపారు. ఈ కార్యక్రమం లో స్థానిక బి ఆర్ ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

# పంట పొలాలను పరిశీలించిన శాస్త్రవేత్తలు



ఆందోల్,జనవరి 23 ( పెన్ గన్ న్యూస్ ) : అందోల్ మండలం చింతకుంట గ్రామంలో బుధవారం నాడు ఏరువాక కేంద్రం - సంగుపేట్ శాస్త్రవేత్తలు మరియు వ్యవసాయ శాఖ అధికారులు పంట పొలాలను పరిశీలించారు. ప్రధానంగా ఈ యాసంగిలో చేపట్టాల్సిన యాజమాన్య పద్ధతులు మరియు సాగులో పాటించవలసిన మెలకువల గురించి రైతులకు వివరించడం జరిగింది. కార్యక్రమంలో ఏరువాక కేంద్రం సమన్వయకర్త ( కో-ఆర్డినేటర్) శాస్త్రవేత్త రాహుల్ విశ్వకర్మ మాట్లాడుతూ వరి పొలములో అక్కడక్కడ సల్ఫైడ్ దుష్ప్రభావ లక్షణాలు గమనించడం జరిగింది , నివారణకు నాటు వేసిన పొలాన్ని అప్పుడప్పుడు ఆరబెడుతు ఉండాలన్నారు. అలాగే నాటు వేసే 15 రోజుల ముందు రైతులు సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ అనే ఎరువును పొలమంతా చల్లి కలియదున్నుకోవడం వల్ల లోప లక్షణాలు రాకుండా ఉండటానికి ఆస్కారం ఉంటుంది అని తెలిపారు. ముఖ్యంగా వరి పంటలో అక్కడక్కడ మోగి పురుగు (కాండం తోల్చు పురుగు) గమనించామన్నా రు , మోగి పురుగు గమనించిన వెంటనే కార్బోఫ్యూరాన్ 3జి గుళికలు ఒక ఎకరానికి 8-10 కిలోలు ఇసుకలో సమానంగా కలిపి సాయంత్రం వేళల్లో చల్లుకోవాలి అని అన్నారు.కార్యక్రమంలో ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త సరిత మాట్లాడుతూ ఉద్యానవన పంటలలో తీసుకోవలసిన యాజమాన్య పద్ధతులు మరియు సస్య రక్షణ చర్యలు రైతులకు వివరించడం జరిగింది. కార్యక్రమంలో అందోల్ - జోగిపేట డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు రమాదేవి, వ్యవసాయ విస్తరణ అధికారి లక్ష్మీకాంత్, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో అరుదైన శస్త్ర చికిత్స



ఆందోల్,జనవరి 23 ( పెన్ గన్ న్యూస్ ) : జోగిపేట ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఇద్దరు వ్యక్తులకు వైద్యులు అరుదైన శ్రస్థ చికిత్స బుధవారం చేశారు. రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఇలాఖలో వైద్యులు వైద్య వృత్తి కి న్యాయం చేస్తూ పలువురి మన్ననలు పొందుతున్నారు. సంగారెడ్డి జిల్లా మండల కేంద్రానికి చెందిన జిల్లా శుభాన్ (58), మెదక్ జిల్లా అల్లాదుర్గం మండలం ముస్తాపూర్ కు చెందిన తలారి చెన్నయ్య లకు ఆసుపత్రి సూపర్డెంట్ సౌజన్య నేతృత్వంలోని వైద్యుల బృందం మోకాలు చిప్పకు ఆపరేషన్ చేశారు. ఆపరేషన్ సక్సెస్ కావడంతో జిల్లా వైద్యాధికారులు, స్థానికులు వైద్యులను అభినందించారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు



కొండాపూర్,జనవరి 23 ( పెన్ గన్ న్యూస్ ) : కొండాపూర్ మండల పరిధిలో బుధవారం అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని మండలం స్పెషల్ ఆఫీసర్ వెంకటలక్ష్మి అన్నారు. మల్లేపల్లి గ్రామంలో గ్రామ సభ నిర్వహించి ప్రజల నుండి దరఖాస్తు స్వీకరించారు. మల్లేపల్లి గంగారం సైదాపూర్ అలియాబాద్ మునిదేవునిపల్లి తెర్పోల్ గ్రామాలలో గ్రామసభలు నిర్వహించి దరఖాస్తులను స్వీకరించారు. అన్ని గ్రామాలలో అర్హులైన ప్రతి ఒక్కరికి రైతు భరోసా ఇందిరమ్మ ఇండ్లు ఇందిరమ్మ ఆత్మ భరోసా కొత్త రేషన్ కార్డులు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలలో ఎవరైనా తప్పిపోతే అర్హులైన వారిని గుర్తించి అందరికీ న్యాయం చేసే విధంగా ప్రభుత్వం చర్యలు చేపడుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఆఫీసర్ వెంకటలక్ష్మి ఎంపీడీవో శ్రీనివాస్ తాసిల్దార్ అనిత డిప్యూటీతాసిల్దార్ ప్రదీప్ ఎంపీ ఓ శ్రీనివాస్ ఏవో గణేష్ఏ శ్రీనివాస్ రెడ్డి దశరథ్ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



Printed,Published and owned by Thallamalla Yadagiri,Printed at Jyothi Printers,Flat No.5-8-339,Shams nagar,B.T.S Dist - Nalgonda,Pin-508001, Telangana, Phone No: 9441284927,9701678784 Mail id : pengannews@gmail.com,RNI Regn No TELTEL /2015/61272